

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 23, అక్టోబర్ 2023 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## రౌడీయిజం, హత్యల గురించి
# తుమ్మల మాట్లాడడం హాస్యాస్పదం

- మంత్రి పువ్వాడ కౌంటర్ ఎటాక్
- రౌడీ షీటర్లపై అరాచక శక్తులపై కేసులు పెట్టడం తప్పా?
- మంత్రి పదవులు ఇచ్చిన ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్‌ను మోసం చేశావు..
- పాలేరు సీటు రాక ఫ్రస్టేషన్‌లో మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ధ్వజం..
- తుమ్మల గోబెల్స్ ప్రచారాన్ని నమ్మకండి..

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మం నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మాజీమంత్రి తుమ్మల, మంత్రి పువ్వాడ అజయ్ లమధ్య జరుగుతున్న మాటల యుద్ధం కురుక్షేత్రాన్ని తలపిస్తుంది. మంత్రి పువ్వాడ అరాచనక పాలన సాగిస్తున్నారని ,ప్రజలు భయంభయంగా గజగజ వణుకుతూ బతుకుతున్నారని , పోలీస్ కేసులు, బెదిరింపులు , భూకబ్జాలు నిత్యకృత్యమయ్యాయని ఇది నాటి ఖాసీం రజ్వీ పాలనను తలపిస్తుందని పువ్వాడపై చేసిన విమర్శలకు ప్రతిగా పువ్వాడ అజయ్, తుమ్మల పై ఘాటు విమర్శలు చేశారు. రౌడీయిజం, గుండాయిజం ,రాజకీయ హత్యలు చేయించిన తుమ్మల వాటిగురించి మాట్లాడటం హాస్యాస్పదంగా మిగతా 2లో..



## అమ్మవారి కృప
# అందరికి ఉండాలి

- చెడుపై మంచి విజయమే దసరా
- ఉమ్మడి జిల్లా ప్రజలకు నామ దసరా శుభాకాంక్షలు



ఖమ్మం బ్యూరో,
అక్టోబర్ 21, కెరటం న్యూస్

**బీఆర్ఎస్ లోక్ సభ** పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ఎంతో వైభవంగా భక్తి ప్రపత్తులతో జరుపుకుని దుర్గమ్మ వారి కరుణా కటాక్షాలు పొంది, సర్వజనులూ సుఖ, మిగతా 2లో..

## ఢిల్లీ నుంచి రాయల, జావేద్‌కు
# పిలుపు..

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

**టీపీసీసీ సభ్యులు,** ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ మరియు పాలేరు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు గారికి ఏఐసీసీ పెద్దలనుంచి పిలుపు రావడం తో హుటాహుటిన ఢీల్లీ వెళ్లారు. జావేద్ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ వివిధ విభాగాలలో చురుకుగా పాల్గొని, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలకు ఇంఛార్జి గా వ్యవహరించిన మిగతా 2లో..



## రౌడీయిజం, హత్యల గురించి
# తుమ్మల మాట్లాడటం హాస్యాస్పదం

(మొదటిపేజీ తరువాయి..)

ఉందని ధ్వజమెత్తారు. పాలేరు సీటు కోసం వెళ్ళితే ఖమ్మం సీటు ఇచ్చే సరికి ఏమిమాట్లాడాలో అర్థం కాక ఫ్రస్టేషన్ ఉండి మాట్లాడుతున్నారని తుమ్మలపై ఒక రేంజ్ లో ఫైర్ అయ్యారు మంత్రి అజయ్ ఆదివారం ఖమ్మం నగరంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పువ్వాడ తుమ్మల విమర్శలకు పై కౌంటర్ ఎటాక్ చేశారు . ఖమ్మానికి ఏమి చేశారో చెప్పుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దీన్ని విజ్ఞులైన ప్రజలు ఖండించాలని, తనకు అండగా నిలవాలని కోరారు. గడచిన 9ఏళ్లలో ఖమ్మం నగర ప్రజలు చాలా ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. తుమ్మల ఖమ్మం ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉన్న సమయంలో చేసిన రాజకీయ హత్యలు అన్ని ఇన్ని కావన్నారు. ఆయన వల్ల కష్టం అనుభవించిన వారి ఆత్మలు ఘోషిస్తునే ఉన్నాయన్నారు. ఖమ్మం నగరం అభివృద్ధి చెందినదా లేదా అని రియల్ ఎస్టేట్ వారిని, బిల్డర్స్, ఇతర ఏ వ్యాపారుల నైనా అడగండి వారు నుండి ఒక్క పైసా అన్న తీసుకున్నామో లేదో అని. మరి ఏం అరాచకాలు చేశామని పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని నిలదీశారు .కడుపు కట్టుకుని అవినీతికి దూరంగా ఉండి రూ.3500 కోట్లతో ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేస్తే మీ కళ్ళకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. రాజకీయా లు ఉండొచ్చు గాక కానీ ఇంత హీనస్థితికి దిగజారి మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. "నందమూరి తారక రామారావు ఇచ్చిన పదవులు అనుభవించి ఆయనను మోసం చేసి చంద్రబాబు దగ్గరికి వెళ్ళావు.. చంద్రబాబు దగ్గర మంత్రి పదవి పొంది ఆయన ను మోసం చేసి.. కేసీఆర్ దగ్గరికి చేరవు.. ఇప్పుడు కాంగ్రెస్ లో చేరావు ఏది నీ నిజాయితీ.. ఏది నీ నిబద్ధత.. ఏది నీ నికార్సు తనం అని ధ్వజమెత్తారు". అసలు ఖమ్మం నగరం గతంలో ఇంత దుర్భర పరిస్థితులు తీసుకొచ్చింది తమరు కాదా ..? అని ప్రశ్నించారు. కేవలం ప్రజలను మీ అవసరం కోసం వాడుకున్నరే తప్ప అభివృద్ధి అనే పదానికి ఖమ్మంను ఆమడ దూరంలో ఉంచింది నిజంకాదా అన్నారు . ఖమ్మానికి ఎవరేం చేశారో ప్రజలుకు అన్ని ప్రజలకు తెలుసునని , ఎవరు ఖమ్మంను అభివృద్ధి చేశారో త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. మెదటి సారి 2014లో ఒక అండర్ డాగ్ గా రాజకీయాల్లోకి వచ్చిన నన్ను ఖమ్మం ప్రజలు తుమ్మల రాజకీయాలను భరించలేక గెలిపించిన మాట వాస్తవం కాదా? తిరిగి ఖమ్మం అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న నన్ను ఆశ్వీరదింస్తారనే విశ్వాసం ఉందని అన్నారు. మీరు, మీ పార్టీ ద్వారా ప్రజలకు ఏం చేయాలి అనుకుంటున్నారో అది చెప్పండి. ఎం చేశారో చెప్పండి అంతే గాని అది వదిలేసి కేవలం నా క్యారెక్టర్ ను బద్నాం చేయాలని కంకణం కట్టుకుంటే ప్రజలు నమ్మరని హితువు పలికారు. ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు ఒక్క పని చెప్పండి ఎం చేశారో చెప్పుకోవడానికి పెద్దగా ఒక్క పని కూడా చేయలేదు. మంచినీరు సమస్య పరిష్కారం చేశామని చెప్తున్నారు.. ఎక్కడ చేశారు..? మీరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నపుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఎలా చేశారో గుర్తు చెప్పండి. నగరంలో 25వేలు ఉన్న నీటి కనెక్షన్స్ ను 75వేలకు పెంచినం%శా% ఇక్కడ మీరు చేసింది ఏముంది.. ఎక్కడుంది చెప్పాలి అన్నారు. మీరు ఖమ్మంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఖమ్మం ను ఎందుకు చిన్న చూపు చూశారు. అయమైన పార్క్ ఒక్కటి ఉండేదా నేడు ఖమ్మం లో ప్రతి డివిజన్ లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, క్రీడా ప్రాంగణలు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, మంచినీరు ఇలా అనేక పనులు చేసి ప్రజలకు అందించాం కదా అన్నారు. నిజం చెప్పులేసుకుని వచ్చే సరికి అబద్ధం ఊరంతా చుట్టేసి వస్తుంది అన్న చందంగా ఉంది తుమ్మల మాటలు ఉన్నాయన్నారు .. గోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. ఖమ్మం నగరంపై, ఎవరు అభివృద్ధి చేశారా అన్న అంశాలపై కనీస రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

## ఢిల్లీ నుంచి జావిద్, రాయలకు పిలుపు





(మొదటిపేజీ తరువాయి..)

అనుభవంతో గత 9 సంవత్సరములు గా ఖమ్మం నియోజకవర్గంలో పిసిసి, ఏఐసీసీ ఇచ్చు కార్యక్రమాలు కాక అనేక ప్రజపోరా టాలు చేశారు, అలాగే రాయల నాగేశవరరావు గత తొమ్మిది సంవత్సరాలుగా పాలేరు నియోజ కవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశారు .ఎన్నికల వేళ రాయల నాగేశ్వరరావు గారికి,మహ్మద్ జావిద్ గారికి ఢీల్లీ పెద్దల నుంచి పిలుపు రావడం ప్రాధాన్యత సంతరిం చుకుంది.

## 'బీఆర్ఎస్ మేనిఫెస్టోని ఇంటింటికి తీసుకువెళ్లాలి'

**దుమ్ముగూడెం, కెరటంన్యూస్-అక్టోబర్ 22:** టిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించబోయే ఎన్నికల మేనిఫెస్టోని గ్రామ గ్రామాన ఇంటింటికి ప్రతి ఓటర్కి తెలిసేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు అన్నారు భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి ఎమ్మెల్సీ తాత మధు మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి ఆదేశాలతో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ దుమ్ముగూడెం గ్రామ శాఖ సమావేశం జరిగింది. స్థానికుడు పేదల డాక్టర్ తెల్లం వెంకట రావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెల్ల శేకర్, బీ.నరసింహారావు, ఆత్మరామ ఆలయ కమిటీ చైర్మన్ గోర్సా అశోక్ కు మార్, చిట్టిబాబు, వేముల వెంకటేశ్వరావు, లంక శివ, సందీప్ కుమార్, నక్క సత్యనారాయణ, చంద్ర శేఖర్, పూజారి రాజేష్, వెంకట రమణ, బైరెడ్డి విశ్వ పాల్గొన్నారు





### ఏఎస్పి, ఏవిఎస్పి ఆధ్వర్యంలో
## గోండు బెబ్బులి, కొమరం భీమ్ జయంతి

**దుమ్ముగూడెం, కెరటంన్యూస్-అక్టోబర్ 22:**

ఆదివాసి హక్కుల పోరాట యోధుడు గొండు బొబ్బిలి కొమరం భీమ్ జయంతి వేడుకలను ఏఎస్పిఏవిఎస్పిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల పరిధి సింగవరం గ్రామం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రిజిల్లా ప్రధాన కార్యదర్శి నూప సీతయ్య డివిజన్ అద్యక్షుడు మల్లుదొర లు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీ హక్కుల పోరాట యోధుడని,తెలంగాణ సాయుధ పోరాట యోధుడని కొనియాడారు ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలుకా,సంకేపల్లి గ్రామం లో 1901 సంవత్సరం అక్టోబర్ 22 న చిన్ను-సోంభాయియా దంపతులకు జన్మించిన కొమరం భీమ్ (జల్ -జ%శీ%గిల్ -జమీన్) (నీరు -అడవి-నేల) సర్వహక్కులు ఆదివాసీలకే చెందాలీ అని నినాదిస్తు నిజాం నియంతృత్వ పరిపాలనకు,పాశవిక దుశ్చర్యలకు నైజాం ప్రభుత్వ ఆదివాసి లపై చేస్తున్న దౌర్జన్యము లను వ్యతిరేకిస్తూ ఆదివాసి హక్కుల సాధన కొరుకు అలుపెరుగని పొరాటం చేసిన ఆదివాసి దీరుడు వీరుడని అన్నారు .ఆదివాసి జాతి ద్రొహి కుర్తు పటేల్ నైజం పాలక ద్రోహులు తో కమ్మకై భీం ప్రాణాలు కోల్పోవడం కారకుడైయాడని అన్నారు భీం తుది శ్వాస విడిచే వరకు వరకు ఆదివాసీలు కు స్వయంరాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేసారు అని గుర్తు చేసారు. కొమరం బీమ్ ఉద్యమ పొరాట పలితంగా ఆదివాసి లు ఈరోజున స్వేచ్ఛగా బతుకుతున్నారన్న విషయాన్ని ప్రతి ఆదివాసి గమనించాలని అన్నారు కొమరం భీమ్ ఉద్యమ ఫలితంగా సాధింపబడ్డ రిజర్వేషన్లు ద్వారా ఉద్యోగాలు పొందిన వారు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ఆయనను గుర్తు చేసుకోకపోవడం ఆయన జయంతి వేడుకలు జరుపుకోవాలని బాధాకరమని అన్నారు . తెలంగాణ రాష్ట్రం లో పోడు సాగుచేసుకుంటున్న పోడు సాగుధారులందరికి హక్కు పత్రాలు యివ్వాలని పోడు సాగుధారులందరికి పై అటవీ అధికారులు బానాయించిన కేసులు రద్దు చేయలని,రాజకీయాల్లో ఆదివాసీ లకు తగు ప్రధాన్యత యివ్వాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో నాయకులు నూప చిట్టిబాబు వర్ష సర్వేశ్వరావు సోందె వెంకటేష్ యాప రామకృష్ణ కల్లూరి మురళి రాము రమేశ్ కుంజా భద్రం తదితరులు పాల్గొన్నారు

## అమ్మ వారి కృప అందరికీ ఉండాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్‌లో ఆదివారం బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాభవాని నవతరాత్రుల ఉత్సవ వేడుకలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసి నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గజ్జెల వెంకన్న,మాజీ కార్పొరేటర్ కొప్పెర నరసింహా రావు, గుడిపాటి ముత్యాలు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు, సిహెచ్ ఆలేఖ్య, రామ లక్ష్మమ్మ, సదా, ధనలక్ష్మి, కాశమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ పూనుకొల్లు నీరజ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో ఆదివారం బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాభవాని నవతరాత్రుల ఉత్సవ వేడుకలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసి నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గజ్జెల వెంకన్న,మాజీ కార్పొరేటర్ కొప్పెర నరసింహారావు, గుడిపాటి ముత్యాలు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు, సిహెచ్.ఆలేఖ్య, రామ లక్ష్మమ్మ, సదా, ధనలక్ష్మి, కాశమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## పర్ణశాలలో బతుకమ్మ మండపాలను సందర్శించిన

# ఎమ్మెల్యే పొదెం వీరయ్య



**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:**

భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు పొదెం వీరయ్య మండల పరిధి పర్ణశాల గ్రామపంచాయతీలో పర్యటించి బతుకమ్మ మండపాలను సందర్శించారు ఈ సందర్భంగా భాగంగా ముందుగా సీతానగరం నడిగడ్డ ఎల్.ఎన్.రావుపేట ముసలిమడుగు పీరాయి గూడెం గోవిందాపురం పెద్ద బండిరువు గ్రామాలలో పర్యటించి బతకమ్మ మండపాల వద్ద మహిళలతో కరచాలన చేసిన ఆయన మహిళలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అతి ముఖ్యమైన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న మహిళలను అభినందించారు మీ పూజలు ఫలించాలి మీ ఆకాంక్షలు నెరవేరాలని అన్నారు ఈ సందర్భంగా యువకులతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఎంపీటీసీ తెల్లం భీమరాజు నాయకులు తెల్లం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అనంతరం చిన్ననల్లబల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు కోడి కృష్ణ ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు పై డి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచార%శీ% నిర్వహించి.కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల గ్యారంటీ కార్డులను గ్రామస్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు కనుబుద్ధి దేవా కోడి చంటి లంకా శివ దర్శి సాంబా శివరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# చిరస్మరణీయుడు కొమరం భీం

## బీఆర్ఎస్ దుమ్ముగూడెం మండలాధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి

**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:**

భూమి కోసం,గిరిజన హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ చిరస్మరణీయుడు అని ఆయన స్పూర్తితో ముందుకు సాగాలని దుమ్ముగూడెం %దీ=ా% పార్టీ మండల అధ్యక్షులు అన్నె.సత్యనారాయణ మూర్తి కొనియాడారు.ఆదివారం స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమరం భీమ్ పోరాటాలతోనే అనేక ఆదివాసి చట్టాలు హక్కులు సాధించబడ్డాయని అన్నారు కార్యక్రమంలో ఎంపిపి రేసు లక్ష్మి తెల్లం సీతమ్మ, ప్రధాన కార్యదర్శి కణితి.రాముడు, అధికార ప్రతినిధి ఎమ్ డి. జానీపాషా, ఉపాధ్యక్షులు తునికీ.కామేశ్వర రావు, ఎంపీటీసీ సొడి. తిరుపతి రావు,సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల.శ్రీనివాస రావు, నాయకులు పోడియం.సుబ్బారావు, అయ్యపు రెడ్డి.శ్రీదర్, కొండపల్లి.నరేంద్ర, వాగె.కృష్ణ పాల్గొన్నారు.

# వెళ్లి రావమ్మా బతుకమ్మ..

## ఘనంగా బతుకమ్మలకు వీడ్కోలు పలికిన మహిళలు

**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:**

బతుకమ్మల చివరి రోజు అయిన 9వ రోజు మహిళలు బతుకమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలు అత్యంత ప్రాధాన్యత గల బతుకమ్మ సంబరాలను ఎంతో భక్తిశ్రద్ధలతో తెలంగాణ మహిళలు జరుపుకుంటారు అందులో భాగంగా దుమ్ముగూడెం మండలంలో గత తొమ్మిది రోజుల క్రితం గ్రామ గ్రామాన వీధి వీధినా వాడవాడనా బతుకమ్మలను ప్రతిష్టించి తొమ్మిది రోజులు తీరొక్క బతుకమ్మలతో పూజలు చేసి సంబరాలు జరిపి సందడి చేసిన మహిళలు చివరి రోజు 9వ రోజైన ఆదివారం మహిళలు ఉదయం నుండి పువ్వులతో ఆకులతో రంగురంగుల బతుకమ్మలను పేర్చడంతోపాటు బతుకమ్మల మండపాల వద్ద విద్యుత్తు



లైటులతో అలంకరణ డీజే డెక్కులను ఏర్పాటుచేసి మహిళలు అందంగా ముస్తాబై పిండి వంటలు ప్రసాదాలు తయారుచేసుకొని బతుకమ్మలను తలకెత్తుకుని బతుకమ్మ మండపాల వద్ద వాటిని ఉంచి బతుకమ్మ పాటలు పాడి పాడి సందడి చేసి అనంతరం స్థానికంగా ఉన్న నదులు వాగులు, వంకలు, చెరువులలో బతుకమ్మలను విడిచి విడిచిపెట్టి వెళ్లి రామ బతుకమ్మ మళ్లీ ఏడాదికి రావమ్మా అంటూ బతుకమ్మకు వీడ్కోలు పలికారు.

# భర్త గెలుపులో నేను సైతం..

## ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు సతీమణి ప్రవీణ



**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుండగా ఆయన గెలుపులో నేను సైతం అంటూ ఆయన సతీమణి ప్రవీణ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ తనదైన మహిళలలో కలిసిపోయి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు ఆదివారం మండలంలో అంజుపాక బట్టి గూడెం దబ్బనవుతుల మహదేవపురం చిన్న ఆర్లగూడెం లచ్చిగూడెం నారాయణరావుపేట గుర్రాల బైలు బొజ్జిగుప్ప మారాయి గూడెం కొత్తపల్లి చిరుపల్లి కొమ్మనాపల్లి గ్రామాలలో పర్యటించిన ఆమె ఆ గ్రామాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మల వద్దకు వెళ్లి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపి వారితో ఆడి పాడి మహిళలతో మమేకమయ్యారు ఈ సందర్భంగా ఆమె మహిళలతో గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి ఆదివాసి బిడ్డ నా భర్త అయిన డాక్టర్ తెల్లం వెంకట్రావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభ్యర్థించారు డాక్టర్ వెంకట్రావుకి ఈ ప్రాంతం పై ఈ ప్రాంత సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్నదని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదం అండదండలు ఉన్నాయని డాక్టర్ వెంకట్రావుని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముఖ్యమంత్రి వద్ద ఉన్న చొరతో నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో పథకాలు చేపట్టారని ఆదివాసులు తరతరాల నుండి సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయడమే కాకుండా రైతుబంధును అమలు చేస్తూ వారికి కొండంత అండగా ఉంటున్నారని మూడవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు తాజాగా ప్రకటించిన ఎన్నికల మేని పోస్ట్ లో పథకాలు అమలు చేయడం ద్వారా మరింత లబ్ధి చేకూరనుందని అన్నారు ప్రజలందరూ డాక్టర్ వెంకట్రావు గారి గెలుపు కోసం తద్వారా రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ఎన్నికల ప్రచారంలో ఆమె వెంట బి ఆర్ ఎస పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# పొదెం వీరయ్యకి నిరసన సెగ

- ఇన్నాళ్లకు మా ఊరు గుర్తొచ్చిందా అంటూ సీతారాంపురం ప్రజలు నిలదీత

**కెరటం న్యూస్ అక్టోబర్ 22 దుమ్ముగూడెం:**

భద్రాచలం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తన ఎన్నికల ప్రచారంలో నిరసన సెగ తగిలింది. ఎన్నికల సమయంలో మాత్రమే దుమ్ముగూడెం మండలం గ్రామస్తులు గుర్తుకొచ్చారా? మెరుపుతీగ లాగా వచ్చి ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తున్నారంటూ దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామస్తులు ఆదివారం ప్రచారానికి వచ్చిన ఆయనను నిలదీసి నిరసన వ్యక్తం చేశారు మా గ్రామంలోకి ఎందుకు తిరుగుతున్నారు ఐదు సంవత్సరాల మేము గుర్తుకు రాలేదు కాని ఈరోజు ఎన్నికల సమయం వచ్చిందని మాత్రమే మీరు మా దగ్గరికి వస్తున్నారని సమస్యలు ఏంటని తెలుసుకుంటున్నారు కానీ, ఐదు సంవత్సరాలు ఎక్కడికి వెళ్లారు అని ప్రశ్నించారు దీంతో ఆయన మౌనం వహించి అక్కడనుండి వెను తిరిగి వెళ్ళిపోయారు.

